సండే వైభవం మీ వాకిట్లో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam 06-09-2025,శనివారం

# సైమా అవార్డ్స్ విజేతలు




సైమా అవార్డ్ విజేతలు వీళ్లే
.ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
.ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప2)
.ఉత్తమ నటి: రష్మిక (పుష్ప2)
.ఉత్తమ దర్శకుడు: సుకుమార్ (పుష్ప2)

**టాలీవుడ్, సెప్టెంబర్06:**దుబాయ్ వేదికగా 2025 సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఈ ప్రముఖ అవార్డులు ప్రతి సంవత్సరంనా దక్షిణ భారతీయ సినిమాకి గుర్తింపు ఇవ్వడానికి, ప్రతిభను స్ఫూర్తిదాయకంగా పురస్కరించడానికి నిర్వహించబడతాయి. ఈ సంవత్సరం కూడా వేడుకలు, స్టార్ తారలు, నిర్మాతలు,దర్శకులు,అభిమానులు అందరినీ ఒకే చోట చేర్చాయి.2024 సంవత్సరంలో విశేష ప్రతిభ చూపించిన తెలుగు, కన్నడ నటీనటులు, సినిమాలకు అవార్డులను ప్రకటించారు. 13వ సైమా అవార్డ్స్ వేడుకలలో పుష్ప 2, కల్కి సినిమాలు సత్తా చాటాయి.కల్కి సినిమాలు ఎక్కువ అవార్డ్స్ మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాల్లో అత్యంత ఎక్కువ ప్రతిభ కనబర్చిన నటీనటులు అవార్డ్స్ సొంతం చేసుకున్నారు. అలాగే చిత్రాలకు, చిత్రబృందాలకు సైతం అవార్డులను అందించారు. సైన్స్ ఫిక్షన్ మూవీగా ఆడియన్స్ ముందుకు వచ్చి మరో లోకంలోకి తీసుకెళ్లిన కల్కి 2898 ఏడీ సినిమా ఉత్తమ చిత్రంగా సైమా అవార్డ్ గెలుచుకుంది. అలాగే ఈ వేడుకలలో పుష్ప 2 మూవీ సత్తా చాటింది.13వ సైమా వేడుకలలో తెలుగులో పుష్ప 2, కల్కి సినిమాలు ఎక్కువ అవార్డ్స్ సొంతం చేసుకున్నాయి.ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డ్స్ అందుకున్నారు. ఇక ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీ ప్రసాద్ నిలిచారు.సైమా అవార్డ్స్ విజేతలు వీళ్లే ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ,ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప2),ఉత్తమ నటి: రష్మిక (పుష్ప2),ఉత్తమ దర్శకుడు: సుకుమార్ (పుష్ప2),ఉత్తమ సహాయ నటి: అన్నా బెన్ (కల్కి 2898 ఏడీ),ఉత్తమ హాస్య నటుడు: సత్య (మత్తు వదలరా 2),ఉత్తమ గీత రచయిత: రామజోగయ్య ,ఉత్తమ సంగీత దర్శకుడు: దేవి శ్రీ ప్రసాద్ (పుష్ప2),ఉత్తమ సినిమాటోగ్రఫీ: రత్నవేలు (దేవర),ఉత్తమ విలన్: కమల్ హాసన్ (కల్కి 2898 ఏడీ),ఉత్తమ సహాయ నటుడు: అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ఏడీ) >>2

# రూ.35 లక్షలకు బాలాపూర్ లడ్డూ

.రూ.35 లక్షలకు బాలాపూర్ లడ్డూను దక్కించుకున్న దశరథ్ గౌడ్
.ఈ వేలంలో మొత్తం 38 మంది భక్తులు పోటీ పడ్డారు
.ఈ వేలం సంప్రదాయం 1994లో ప్రారంభమైంది
.శుభఫలితాలు పొందుతారని, వారి వ్యాపారంలో, వృత్తిలో, జీవనంలో అభివృద్ధి కలుగుతుందని స్థానికులు నమ్మకం



**హైదరాబాద్, సెప్టెంబర్06:**హైదరాబాద్‌లో జరిగే బాలాపూర్ గణపతి లడ్డూ వేలం ప్రతీ ఏడాది వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేలం పాటను ఎంతో మంది భక్తులు ఉత్కంఠగా ఎదురుచూస్తారు. ఈసారి కూడా అదే పరిస్థితి నెలకొంది. తన పాత రికార్డును తానే అధిగమిస్తూ లడ్డూ వేలం కొత్త చరిత్ర సృష్టించింది.ఈ ఏడాది లడ్డూను ఏకంగా రూ.35 లక్షల భారీ ధరకు కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ దక్కించుకున్నారు. ఈ వేలంలో మొత్తం 38 మంది భక్తులు పోటీ పడ్డారు.వేలం పాట ప్రారంభమైన నాటి నుంచి చివరివరకు హోరాహోరీగా కొనసాగింది. ఒక్కొక్కరు తమ బిడ్‌ను పెంచుకుంటూ ముందుకు సాగారు. చివరికి దశరథ్ గౌడ్ అందరినీ మించి అత్యధిక ధర పలికి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ లడ్డూను పొందినవారికి శుభం కలుగుతుందని, వ్యాపారంలో వృద్ధి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. అందువల్లే ప్రతీ ఏడాది ఈ వేలంలో పోటీ తీవ్రంగా ఉంటుంది.35 లక్షలతో కొత్త మైలురాయిని నమోదు చేసింది.గత ఏడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్ రెడ్డి సొంతం చేసుకున్నారు. ఆ రికార్డును ఈసారి సునాయాసంగా అధిగమించి 35 లక్షలతో కొత్త మైలురాయిని నమోదు చేసింది. ప్రతీ ఏడాది ఇలా రికార్డులు బద్దలవుతూ కొత్త చరిత్ర రాయడం బాలాపూర్ గణపతి లడ్డూ ప్రత్యేకత. ఈ వేలం సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. ఆ సమయంలో లడ్డూ ధర కేవలం రూ.450 మాత్రమే. కానీ కాలక్రమేణా ఈ వేలం పాట ప్రాముఖ్యత పెరుగుతూ వచ్చింది. మొదట్లో కొన్ని వేల రూపాయలకే ఆగిన ఈ లడ్డూ, తరువాత లక్షల్లోకి, ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఇది కేవలం ఆర్థిక లావాదేవీ కాకుండా,భక్తి, విశ్వాసం కలబోసిన సంప్రదాయమని చెప్పాలి.ఈ లడ్డూను పొందిన వ్యక్తి, సంస్థ లేదా కుటుంబం ఆ సంవత్సరంలో శుభఫలితాలు పొందుతారని, వారి వ్యాపారంలో, వృత్తిలో, జీవనంలో అభివృద్ధి కలుగుతుందని స్థానికులు నమ్మకం వ్యక్తం చేస్తారు. అందుకే చిన్నా-పెద్దా అన్న తేడా లేకుండా వ్యాపారవేత్తలు,భక్తులు ఈ వేలంలో పాల్గొని లడ్డూను దక్కించుకోవడానికి పోటీ పడతారు. >>2

# తురకపాలెం ప్రజలు వంట చేసుకోవద్దు - సీఎం చంద్రబాబు




**గుంటూరు, సెప్టెంబర్05:** గుంటూరు జిల్లాలోని తురకపాలెంలో వరుస మరణాలు సంభవించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఈ పరిస్థితులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించారు.గ్రామ ప్రజలందరికీ ఆయన కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. గ్రామస్థులు ఎవరూ తమ ఇళ్లలో వంట చేసుకోకూడదని,అలాగే అక్కడి తాగునీటిని వాడకూడదని ఆదేశించారు.పరిస్థితి తీవ్రతను పరిగణనలోకి తీసుకుని,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఈ జాగ్రత్తలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.అధికారులకు ఆహారం, మంచి నీటి సరఫరా ఆదేశాలు ఈ విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా నిలవడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.గ్రామస్థులకు ఆహారం మరియు సురక్షితమైన తాగునీరు అధికారులే సరఫరా చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ ఆదేశాల మేరకు,అధికారులు ఇవాల్టి నుంచే తురకపాలెం గ్రామ ప్రజలకు మూడు పూటలా ఆహారం,శుభ్రమైన మంచినీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ చర్యలు ప్రజలలో భరోసా కల్పించి,మరణాల సంఖ్య మరింత పెరగకుండా నిరోధించడంలోసహాయపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.మరణాలకు గల కారణాల పై విచారణ వరుస మరణాలకు గల కారణాలను కనుగొనే పనిలో వైద్యనిపుణులు మగ్నమయ్యారు.నీటికాలుష్యం లేదా ఇతరఆరోగ్య సమస్యలు కారణంకావచ్చని అనుమానిస్తున్నారు. మరణాలకుగల అసలుకారణాన్ని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా >>2

# మొదలైన ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర



**హైదరాబాద్, సెప్టెంబర్06:**హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ గణపతి నిమజ్జన యాత్ర అద్భుతంగా ప్రారంభమైంది. పదిరోజుల పాటు భక్తుల పూజలు, ఆరాధనలు అందుకున్న మహాగణపతి శనివారం ఉదయం శోభాయాత్రకు బయలుదేరాడు.ఉదయం 6 గంటలకు మొదలవ్వాల్సిన ఈ యాత్ర, స్వల్ప ఆలస్యంతో ప్రారంభమైంది. భక్తుల కేరింతల మధ్య గణనాథుడు వాహనంపైకి ఎక్కి ఊరేగింపుకు సిద్ధమయ్యాడు.69 అడుగుల ఎత్తుతో,50 టన్నుల బరువుతో ఉన్న ఈ మహాగణపతి విగ్రహాన్ని తరలించడం సులభం కాదు.ఇందుకోసం ఎస్టీసీ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన26 టైర్ల ప్రత్యేక వాహనాన్ని వినియోగిస్తున్నారు. ఈ వాహనం 100 టన్నుల బరువును మోయగలదు.భక్తుల హర్షధ్వానాల మధ్య గణనాథుడిని హుస్సేన్ సాగర్ వైపు తరలిస్తున్నారు.ఇతర దేవతల ఊరేగింపు కూడా ఆకర్షణ గణపతితో పాటు పూరీ జగన్నాథ్ స్వామి,లలితా త్రిపురసుందరి, లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి, గజ్జలమ్మ దేవత విగ్రహాలను మరో వాహనంపై ఊరేగిస్తున్నారు. వీటిని దర్శించేందుకు వేలాదిమంది భక్తులు రహదారుల వెంట చేరి పూజలు చేస్తున్నారు.ఈ ప్రయాణం మొత్తం పండుగ వాతావరణాన్ని >>2



# ఈరోజు బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్06:** దేశంలో బంగారం ధరలు ఎప్పుడూ లేనంత రీతిలో రికార్డులను తిరగరాస్తున్నాయి.ప్రతీ రోజూ కొత్త గరిష్టాలను తాకుతున్న బంగారం ధరలు,సాధారణ ప్రజలు మరియు మధ్యతరగతి కుటుంబాలకు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.సెప్టెంబర్ 6వ తేదీ బంగారం ధరలు24 క్యారెట్లు (10 గ్రాములు): 1,10,570,22క్యారెట్లు(10గ్రాములు):99,050 ఇక వెండి ధరలు కూడా భారీ ఎత్తునపెరిగాయి. ఒకకిలో వెండి ధర1,27,125 చేరి కొత్త రికార్డు సృష్టించింది.గత వారం రోజులుగా బంగారం ధరలు రోజుకు కనీసం 1000 మేర పెరుగుతూ వచ్చాయి.అంటేవారం వ్యవధిలోనే సుమారు7000 పెరిగింది.తొలిసారిగా బంగారం తులం ధర1.10 లక్షలు దాటడం ఆర్థిక నిపుణులకే ఆశ్చర్యాన్ని కలిగించింది.ధరల పెరుగుదల వెనుక కారణాలు అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్స్ ధర 3639 చేరడం. >>2

# రూ. 65వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు




**విజయవాడ, సెప్టెంబర్06:**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ విజయవాడలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రిలయన్స్ ఆధ్వర్యంలో రూ.65 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు అవసరమైన భూములను త్వరగా అప్పగించాలని ఆయన ఈసందర్భంగా ఆదేశించారు.మొదటి దశలో 9జిల్లాల్లో గుర్తించిన 2.34 లక్షల ఎకరాల భూమిని వెంటనే అప్పగించాలని కలెక్టర్లను కోరారు వర్షపు నీటి సంరక్షణపై ఆదేశాలు ఈ సమావేశంలో వర్షపు నీటి సంరక్షణ,భూగర్భ జలాల పెంపు వంటి అంశాలపై కూడా సిఎస్ సమీక్షించారు.వృధాగా పోతున్న వర్షపు నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అన్ని చెరువులు,మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.యూరియా,పరిశ్రమలు,గురుకులాలు,కెజిబివిలు,స్వచ్ఛాంధ్ర అవార్డులు,పిఎం కుసుమ్ వంటి ఇతర అంశాలపై కూడా ఆయన చర్చించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ప్రస్తుతం సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

# సీఎం హెలికాప్టర్ తప్పుడు ప్రచారంపై ప్రభుత్వం సీరియస్



**విజయవాడ, సెప్టెంబర్05:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తరచూ పర్యటనలు చేస్తారు. ఆయనతో పాటు ఇతర వీవీఐపీలు కూడా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుంటారు.కానీ ఇప్పటివరకు ఉపయోగించిన బెల్ కంపెనీ హెలికాప్టర్‌లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తాయి.టేకాఫ్ సమయంలో ఆలస్యం,మొరాయింపు వంటి సమస్యలు ఎదురయ్యాయి.ఇకపై ఈ హెలికాప్టర్‌ను ఉపయోగించడం ప్రమాదకరమని భద్రతా సిబ్బంది భావించారు. అందుకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాత బెల్ చాపర్‌ను పక్కన పెట్టి, దాని స్థానంలో ఆధునిక ఎయిర్‌బస్ హెచ్ 160 హెలికాప్టర్‌ను అద్దెకు తెచ్చింది.గతంలో జరిగిన ఘటనలుబెల్ హెలికాప్టర్‌లో సమస్యలు కొత్తవి కావు. సీఎం పర్యటనల సమయంలో అనేక సార్లు ఇలాంటి లోపాలు తలెత్తాయి. ముఖ్యంగా ఒకసారి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ రాష్ట్ర పర్యటనలో పాల్గొనాల్సి వచ్చింది. ఆయన తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టుకు వెళ్లాల్సి ఉన్నా, హెలికాప్టర్ సాంకేతిక సమస్యతో ప్రయాణం రద్దు అయింది. ఈ సంఘటన ప్రభుత్వ భద్రతా వ్యవస్థను కుదిపేసింది.హెలికాప్టర్ తరచూ సమస్యలు సృష్టిస్తోందని భద్రతా బృందం స్పష్టమైన నివేదిక ఇచ్చింది. వీవీఐపీ భద్రతను దృష్టిలో ఉంచుకొని కొత్త హెలికాప్టర్ అవసరమని వారు తెలిపారు. ఈ సిఫార్సును ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుంది.కొత్త ఎయిర్‌బస్ హెచ్ 160 ప్రత్యేకతలుఎయిర్‌బస్ హెచ్ 160 హెలికాప్టర్ ఆధునిక సాంకేతికతతో తయారైంది. ఇది పాత బెల్ చాపర్ కంటే భద్రతా ప్రమాణాల్లో ముందంజలో ఉంది.రాష్ట్రంలోని దూరప్రాంతాలకూ నేరుగా వెళ్లే సామర్థ్యం దీని ప్రత్యేకత. తక్కువ సమయంతో ప్రయాణం పూర్తిచేయగలదు. నిపుణుల మాటల్లో, ఇది వీవీఐపీ ప్రయాణాలకు సరైన ఎంపిక.తప్పుడు ప్రచారంపై ప్రభుత్వ ఆగ్రహం కానీ కొత్త హెలికాప్టర్ అద్దె ప్రాతిపదికన తీసుకువచ్చినా, సోషల్ మీడియాలో వేరే ప్రచారం మొదలైంది.ప్రభుత్వం కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేసిందంటూ తప్పుడు వార్తలు వ్యాపించాయి.ఈ ప్రచారాన్ని ప్రభుత్వం తీవ్రంగా >>2



# ఎర్రకోటకే కన్నం వేశారు వజ్రాల కలశం అపహరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్06:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో జైన మతపరమైన ఆచారంలో భాగంగా ఉపయోగించిన అమూల్యమైన కలశం దొంగతనం జరిగింది.ఈసంఘటన సెప్టెంబర్ 2న చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు.బంగారం,వజ్రాలతో పొదిగిన ఈ కలశం విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని అంచనా. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కార్యక్రమానికి హాజరైన సమయంలోనే ఈ ఘటన బయటపడింది.వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజకోసంకలశాన్ని తీసుకు వచ్చేవారని సమాచారం.కలశం మొత్తం 760 గ్రాముల బంగారంతో తయారు చేయబడింది.దానిపై సుమారు 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు అమర్చబడ్డాయి.ఇంత విలువైన వస్తువు దొంగతనం కావడంతో పెద్దకలకలంరేగింది.పోలీసుల దర్యాప్తు సీసీటీవీ ఫుటేజ్‌లో నిందితుడి కదలికలు రికార్డ్‌అయ్యాయి.పోలీసులునిందితుడిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు.త్వరలోనే అరెస్ట్ చేసి, దొంగిలించిన కలశాన్ని స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.జైన సమాజం ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతున్న కలశ పూజలో ఈ దొంగతనం జరగడం ప్రత్యేక ఆందోళన కలిగించింది. ఇంతకుముందు కూడా ఎర్రకోట భద్రతపై ప్రశ్నలు లేవాయి.ఆగస్టు 2న స్వాతంత్ర్య దినోత్సవ రిహార్సల్ సందర్భంగా భద్రతా లోపాలు బయటపడిన విషయం >>2

# సీఎస్కే చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్రీనివాసన్




**చండీగఢ్, సెప్టెంబర్05:**భారత క్రికెట్ చరిత్రలో ఒకప్పుడు అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఎన్. శ్రీనివాసన్ మళ్లీ ఒక కీలక పదవిని చేపట్టారు.80 ఏళ్ల వయస్సులోనూ ఆయన చురుకుదనాన్ని చూపుతూ చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ నియామకం క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎన్. శ్రీనివాసన్ అనుబంధం కొత్తది కాదు.బీసీసీఐ అధ్యక్షుడిగానూ,ఐసీసీ చైర్మన్‌గా కూడా ఆయన కీలక పాత్ర పోషించారు.ఇప్పుడు మళ్లీ సీఎస్కే చైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించడం వల్ల ఫ్రాంచైజీ భవిష్యత్తు దిశలో అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోబడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఫ్రాంచైజీకి అత్యంత అవసరం అని క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం,2025 ఫిబ్రవరిలోనే శ్రీనివాసన్ సీఎస్కేసీఎల్ బోర్డులో డైరెక్టర్‌గా చేరారు.అనంతరం మే 10న అధికారికంగా చైర్మన్ పదవిని అందుకున్నారు.ఆయన అనుభవం,వ్యూహాత్మక ఆలోచన, వ్యాపార దృష్టికోణం సీఎస్కే అభివృద్ధికి మరింత ఉపయోగపడతాయని సీఎస్కే బోర్డు సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ క్రికెట్ రూపురేఖలు మారుతున్న వేళ,ఆ మార్పులకు తగిన విధంగా అడుగులు వేయడం అనివార్యం.ఈ సందర్భంలో శ్రీనివాసన్ లాంటి అనుభవజ్ఞుడి నాయకత్వం ఫ్రాంచైజీకి అత్యంత అవసరం అని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.అంతేకాకుండా,సీఎస్కే అభిమానులు కూడా ఆయన తిరిగి వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీపైఇక కుటుంబ పరంగా కూడా సీఎస్కే నిర్వహణలో మార్పులు చోటుచేసుకున్నాయి.శ్రీనివాసన్ కుమార్తె రూప గురునాథ్‌ను ఆగస్టు 24న కంపెనీకి హోల్‌టైమ్ డైరెక్టర్‌గా నియమించారు.ఈ నియామకాలతో చెన్నై సూపర్‌కింగ్స్ ఫ్రాంచైజీ పై శ్రీనివాసన్ కుటుంబంపట్టు మరింత బలపడింది. సంస్థలో శ్రీనివాసన్‌కు 4,27,400 షేర్లు ఉండగా,ఆయన భార్య చిత్ర శ్రీనివాసన్‌కు లక్షకు పైగా,కుమార్తె రూపకు 36,440 షేర్లు ఉన్నాయి. ఇండియా సిమెంట్స్ నుంచి సీఎస్కే పూర్తిగా వేరుపడిన నేపథ్యంలో యాజమాన్యం అంతా వారి కుటుంబం చేతిలోనే ఉంది. శ్రీనివాసన్, రూప గురునాథ్ నియామకాలను ఆమోదించేందుకు ఈ నెల 27న ఉదయం >>2

# మూడో కాన్పుకు కూడా మెటర్నిటీ లీవ్స్ ఇవ్వాల్సిందే



**బెంగళూరు, సెప్టెంబర్06:** మహిళల హక్కులు, వారి ఆరోగ్య పరిరక్షణ,శిశు సంక్షేమం కోసం భారతదేశంలో అనేక చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటిలో ప్రసూతి ప్రయోజనచట్టం-1961 ముఖ్యమైనది.ఈచట్టంప్రకారం,గర్భిణీ స్త్రీలకు ప్రసూతి ముందు, ప్రసూతి తరువాత కొన్ని రోజుల పాటు చెల్లింపు సెలవులు ఇవ్వడం తప్పనిసరి.కానీ ఇప్పటివరకు అనేక చోట్ల ఈ చట్టాన్ని సరైన రీతిలో అమలు చేయకపోవడం వల్ల మహిళలు నష్టపోతున్నారు.తాజాగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో కీలక మలుపు తీసుకొచ్చింది. మూడోసారి గర్భం దాల్చినందుకు ఒక మహిళకు ప్రసూతి సెలవును నిరాకరిస్తూ అదనపు మున్సిఫ్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును రద్దు చేసింది. అలాగే ప్రసూతి ప్రయోజనాలు కేవలం ఒకటో లేదా రెండో కాన్పుకే పరిమితం కాదని.. అవి తల్లి సంక్షేమం కోసం ఉద్దేశించినవని కోర్టు తెలిపింది.మూడోకాన్పుకు కూడా కచ్చితంగా ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది.తీర్పు నేపథ్యం తమిళనాడు లోని ఉలుందుంపేట్ అదనపు మున్సిఫ్‌కోర్టులో రంజితజూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు.అయితే ఇప్పటికే ఆమెకు ఇద్దరు పిల్లలు ఉండగా ఇటీవలే మూడోసారి గర్భం దాల్చింది.దీంతో ఆమె తన మూడో కాన్పు కోసం 2025 ఆగస్టు 18వ తేదీ నుంచి 2026 ఆగస్టు 17వ తేదీ అంటే ఏడాది వరకు ప్రసూతి సెలవు కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.అయితే ప్రసూతి సెలవులు >>2

## సైమా అవార్డ్స్ విజేతలు

>>ఉత్తమ నేపథ్య గాయని: శిల్పారావ్ (మట్టమల్లే), ఉత్తమ పరిచయ నటి: భాగ్యశ్రీ బోర్సే (మిస్టర్ బచ్చన్), ఉత్తమ నూతన నిర్మాత : నిహారిక కొణిదెల (కమిటీ కుర్రోళ్లు), ఉత్తమ నటుడు (క్రిటిక్స్): తేజ సజ్జా (హనుమాన్), ఉత్తమ నటి (క్రిటిక్స్): మీనాక్షిచౌదరి (లక్కీ భాస్కర్), ఉత్తమ నటుడు (కన్నడ): కిచ్చా సుదీప్, ఉత్తమ నటి (కన్నడ) : ఆషిక రంగనాథ్, ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్): ప్రశాంత్ వర్మ (హనుమాన్), ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా : అశ్వినీదత్ (వైజయంతీ మూవీస్), ఉత్తమ దర్శకుడు (కన్నడ): ఉపేంద్ర (యూఐ), ఉత్తమ చిత్రం (కన్నడ): కృష్ణం ప్రణయ సఖి.

## రూ.35 లక్షలకు బాలాపూర్ లడ్డూ

>>లడ్డూ తయారీలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. గణపతి మండపంలో ప్రతిష్ఠాత్మకంగా తయారు చేసి పూజల తర్వాత వేలం పాటకు తీసుకొస్తారు. భక్తులు దీనిని గౌరవప్రదంగా భావించి అత్యధిక ధర చెల్లించేందుకు వెనుకాడరు. ఇలా,1994లో చిన్న స్థాయిలో ప్రారంభమైన బాలాపూర్ లడ్డూ వేలం,ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందింది. ప్రతి సంవత్సరం మీడియా,భక్తులు,వ్యాపారవేత్తలు ఆసక్తిగా గమనించే ఈ వేలం ఇప్పుడు హైదరాబాద్ వినాయక చవితి వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. ఈ ఏడాది రూ.35లక్షలతో దశరథ్ గౌడ్ దక్కించుకున్న లడ్డూ, భవిష్యత్తులో మరింత రికార్డులకు నాంది పలికేలా కనిపిస్తోంది.

## మూడో కాన్పుకు కూడా మెటర్నిటీ లీవ్స్ ఇవ్వాల్సిందే

>>మొదటి రెండు కాన్పులకు మాత్రమే వర్తిస్తాయని చెబుతూ జిల్లా న్యాయమూర్తి ఆమె దరఖాస్తును తిరస్కరించారు.దీంతో జిల్లా న్యాయమూర్తి ఉత్తర్వును సవాల్ చేస్తూ రంజిత మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు.ఈక్రమంలోనే శుక్రవారం రోజు జస్టిస్ సురేశ్ కుమార్, జస్టిస్ హేమంత్ చందన్‌గౌడర్ ధర్మాసనం విచారణ జరిపింది. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తులు ప్రసూతి ప్రయోజనాలను నిరాకరించడం పూర్తిగా అసంబద్ధమైనదని, అమానవీయమని పేర్కొన్నారు.ఒక మహిళకు మూడో కాన్పుకు ప్రసూతి సెలవును తిరస్కరించడానికి ఎలాంటి సహేతుకమైన కారణం లేదని స్పష్టం చేస్తూ సంచలన తీర్పును వెలువరించారు. ముఖ్యంగా ప్రసూతి సెలవులు బహుమానం కాదని అవి మహిళలకు ఉన్న ఒక ప్రాథమిక హక్కు అని న్యాయస్థానం ఉద్ఘాటించింది.సమాజం యొక్క శ్రేయస్సు కోసం ఈ హక్కు బిడ్డల సంఖ్యపై ఆధారపడి ఉండదని.. తల్లి శారీరక, మానసిక ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. ఒక మహిళ తల్లి అయిన తర్వాత బిడ్డ ఆలనా పాలనా చూసుకోవడానికి ఆమెకు సెలవు అవసరమని కోర్టు అభిప్రాయపడింది.ప్రసూతి ప్రయోజనాలు స్త్రీల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, సమాజం యొక్క శ్రేయస్సు కోసం ఉద్దేశించబడ్డాయని న్యాయమూర్తి చెప్పుకొచ్చారు.అతేకాకుండా విధుల్లో చేరకముందే ఇద్దరు పిల్లలు ఉండి మూడోసారి గర్భం దాల్చి విధుల్లో చేరిన మహిళకు ప్రసూతి సెలవులు ఇవ్వాలన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను పేర్కొంటూ.. రంజితకు చట్ట ప్రకారం ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఉలుందుర్‌పేట్ న్యాయమూర్తిని ఆదేశించారు.

## మొదలైన ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర

>>సృష్టించింది.మధ్యాహ్నం 2 గంటలకు ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద నిమజ్జనం జరగనుంది. అక్కడ ప్రత్యేకంగా నాలుగో నంబర్ క్రేన్‌ను వినియోగించనున్నారు. ఈ భారీ విగ్రహాన్ని సురక్షితంగా నిమజ్జనం చేయడానికి జీహెచ్ఎంసీ 20 క్రేన్లను సిద్ధంగా ఉంచింది. వాటిలో ఒకటి బాహుబలి క్రేన్ కావడం విశేషం. ఇది అత్యంత భారీ బరువును మోయగలదు.శోభాయాత్ర మార్గం ఖైరతాబాద్ నుంచి బయలుదేరిన ఈ శోభాయాత్ర రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా సచివాలయం వద్దకు చేరుకుంటుంది. అక్కడి నుంచి ఎన్టీఆర్ మార్గ్‌లోని నిమజ్జన స్థలానికి విగ్రహాన్ని తీసుకెళ్తారు. ఈ మార్గంలో భక్తులు గణపతికి నైవేద్యాలు సమర్పిస్తూ, గణనాథుడి జయజయధ్వానాలతో యాత్రను వైభవంగా మార్చుతున్నారు.ప్రతిసారీలా ఈ ఏడాది కూడా ఖైరతాబాద్ గణపతి నిమజ్జన యాత్ర నగరానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. శోభాయాత్రను చూడటానికి వేలాదిమంది ప్రజలు రోడ్లపై గుమికూడారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రతి మలుపులో భక్తుల ఆనందం, హర్షధ్వానాలు, సాంప్రదాయ వాయిద్యాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి.

## సీఎం హెలికాప్టర్ తప్పుడు ప్రచారంపై ప్రభుత్వం సీరియస్

>>ఖండించింది.ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో ఈ రకమైన ఫేక్ వార్తలు సృష్టిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు.తప్పుడు సమాచారం పంచేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది.అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించింది.ప్రజలకు స్పష్టత ప్రభుత్వ వర్గాలు ఒక విషయం స్పష్టం చేశాయి. ఎయిర్‌బస్ హెచ్ 160 హెలికాప్టర్‌ను పూర్తిగా అద్దెకు తెచ్చారని వారు చెప్పారు. దీని ద్వారా సీఎంకు, వీవీఐపీలకు భద్రతతో కూడిన ప్రయాణం కల్పించగలమన్నారు.భద్రతలో రాజీ లేకుండా, ఉత్తమ సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఈరోజు బంగారం, వెండి ధరలు

>>అమెరికా డాలర్ విలువ పడిపోవడం.స్టాక్ మార్కెట్లో నెగెటివ్ ట్రెండ్ కారణంగా ఇన్వెస్టర్లు బంగారాన్ని సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా ఎంచుకోవడం.దీంతో బంగారంపై పెట్టుబడులు పెరగడంతో, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.ప్రజలపై ప్రభావంబంగారం ధరల పెరుగుదలతో సాధారణ ప్రజలకు ఆభరణాల కొనుగోలు ఒక పెద్ద సవాలుగా మారింది.ముఖ్యంగా పెళ్లిళ్లు, వేడుకలు వంటి సందర్భాల్లో బంగారు ఆభరణాలు కొనడం కష్టతరమవుతోంది.జువెలరీ మార్కెట్లో డిమాండ్ తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, అంతర్జాతీయ రేట్ల పెరుగుదల స్థానిక మార్కెట్లోనూ నేరుగా ప్రభావం చూపుతోంది.వెండి ధరలు ఎందుకు పెరుగుతున్నాయి?వెండి ధరలు పెరగడానికి మరో ప్రధాన కారణం ఇండస్ట్రియల్ డిమాండ్. ఎలక్ట్రానిక్స్,సౌరశక్తి,మెడికల్ పరికరాల తయారీలో వెండి వినియోగం పెరగడం వలన ధరలు చరిత్రలో లేని గరిష్టాలను తాకుతున్నాయి.మొత్తం మీద బంగారం, వెండి ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల ప్రతిబింబం.ఇది పెట్టుబడిదారులకు లాభం అయినా, సాధారణ వినియోగదారులకు మాత్రం భారంగా మారింది.

## తురకపాలెం ప్రజలు వంట చేసుకోవద్దు - సీఎం చంద్రబాబు

>>నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించగా, ప్రభుత్వం మరియు వైద్య బృందాలు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సమన్వయంతో కృషి చేస్తున్నాయి.

## సీఎస్కే చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్రీనివాసన్

>>11 గంటలకు కంపెనీ 11వ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) వర్చువల్‌గా జరగనుంది. ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు ప్రస్తుతం శ్రీనివాసన్ బహిరంగంగా పెద్దగా కనిపించనప్పటికీ ఫ్రాంచైజీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని సమాచారం. ముఖ్యంగా దక్షిణాఫ్రికా, అమెరికా వంటి విదేశీ లీగుల్లో సీఎస్కే జట్లను విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతేకాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం హైపెర్ఫార్మెన్స్ సెంటర్లు, అకాడమీలు ఏర్పాటు చేయాలని ఆయన బలంగా విశ్వసిస్తున్నట్టు తెలుస్తోంది.శ్రీనివాసన్, భారత జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం గురించి తెలిసిందే. ఆయన ఇప్పటికీ ధోనీతో నిరంతరం టచ్‌లో ఉంటున్నారని, అంతర్గత సమావేశాల్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారని ఓ సీనియర్ అధికారి ధ్రువీకరించారు. ఈ పరిణామంతో 44 ఏళ్ల ధోనీ, మరో రెండు సీజన్ల పాటు ఆటగాడిగా సీఎస్కేలో కొనసాగే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఎర్రకోటకే కన్నం వేశారు వజ్రాల కలశం అపహరణ

>>తెలిసిందే.అప్పుడు మాక్ డ్రిల్‌లో ఉంచిన నకిలీ బాంబును పోలీసులు గుర్తించలేకపోవడంతో సిబ్బందిని సస్పెండ్ చేశారు.ఇప్పుడు విలువైన కలశం దొంగతనం జరగడం భద్రతా లోపాలపై మరోసారి దృష్టిని ఆకర్షించింది.

## నడకదారి భక్తుల భద్రతకోసం టిటిడి చర్యలు

**తిరుమల,సెప్టెంబర్06:**హైకోర్టు ఆదేశాలతో తిరుమలతిరుపతి దేవస్థానం(టీటీడీ) అలిపిరినడకమార్గంలో భక్తుల భద్రతకు సంబంధించి చర్యలు చేపట్టనుంది.భక్తుల రక్షణ కోసం నడక మార్గానికి ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశించింది.మూడు నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని,ఇందుకోసం ఒకజేఏసీని ఏర్పాటు చేయాలని సూచించింది.ఈ ఆదేశాలతో టీటీడీ అధికారులు మరియు అటవీశాఖ వన్యప్రాణి సంరక్షణవిభాగం సంయుక్తంగాకం చెఏర్పాటుపై నిర్ణయంతీసుకోనున్నాయి.ఈనెలలో జరగనున్న బ్రహ్మోత్సవాలు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక నేపథ్యంలో ఈ అంశంపై టీటీడీ ధర్మకర్తల మండలి,అధికారులు చర్చించి త్వరలో ఒకనిర్ణయానికి రానున్నారు.వన్యప్రాణుల నుంచి భక్తుల భద్రతరెండు సంవత్సరాల క్రితం అలిపిరి మెట్ల మార్గంలో ఒక చిన్నారిని చిరుతపులి చంపి తిన్న విషాద ఘటన తర్వాత నడక మార్గంలో కంచె ఏర్పాటు చేయాలని భక్తులు, నిపుణులు సూచించారు.అయితే అప్పటి టీటీడీ పాలకమండలి దీనిపై చర్యలు చేపట్టాలనుకున్నప్పటికీ, వన్యప్రాణి చట్టం అనుమతించకపోవడంతో ఆ ఆలోచనకు బ్రేక్ పడింది.ప్రస్తుతం నడక మార్గంలో చిరుతలు,ఏనుగులు,ఎలుగుబంట్లు తరచుగా సంచరిస్తుండటంతో భక్తులు భయపడుతున్నారు.చిరుతలు భక్తులపై దాడి చేసి గాయపరిచిన ఘటనలు కూడా జరిగాయి.ఈ నేపథ్యంలో,అలిపిరి మెట్ల మార్గంలో బలమైన ఇనుప కంచె ఏర్పాటుచేయాలనిహైకోర్టుఆదేశించడంతోటీటీడీముందుకుకదులుతోంది.తిరుమల కొండలు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండటం వల్ల వన్యప్రాణుల సంచారం సాధారణమే. అయితే నడక మార్గాలు దట్టమైన అడవిని చీల్చి ఏర్పాటు చేసినవి కావడం గమనార్హం. ప్రస్తుతం నడక మార్గంలో భక్తులకు భద్రతా సిబ్బంది తోడుగా ఉంటున్నారు. సుమారు 8 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గం ఇరువైపులా అటవీ ప్రాంతం కావడంతో ఎటువైపు నుంచి దాడి జరుగుతుందో తెలియని భయం భక్తుల్లో ఉంది. నిఘా కెమెరాల ద్వారా ఈ ప్రాంతంలో చిరుతపులుల సంచారాన్ని

## ఉక్రెయిన్ మద్దతుగాఉన్న దేశాలపై పుతిన్ వారింగ్

**కాణిపాకం,సెప్టెంబర్05:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ యుద్ధంపై కఠిన వ్యాఖ్యలు చేశారు.ఉక్రెయిన్‌కు మద్దతుగా సైన్యాన్ని పంపే ఏ దేశాన్నైనా రష్యా లక్ష్యంగా చేసుకుంటుందని స్పష్టం చేశారు.ఇలాంటి చర్యలు శాంతికి వ్యతిరేకమని,దీర్ఘకాలిక స్థిరత్వానికి అనుకూలం కావని ఆయన పేర్కొన్నారు.ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాల మద్దతే ఈ యుద్ధానికి ప్రధాన కారణమని పుతిన్ విమర్శించారు.అలాగే,ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు విజయవంతమైతే ఇతర దేశాల సైన్యాలను అక్కడ మోహరించాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు. రష్యా ఇప్పటికే చేసుకున్న ఒప్పందాలకు కట్టుబడి ఉంటుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు.ప్యారిస్‌లో ఐరోపా నేతల భేటీ ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో 26 ఐరోపా దేశాల నేతలు సమావేశమై ఉక్రెయిన్ భద్రతపై చర్చించారు. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొన్నారు. అమెరికా ప్రత్యేక రాయబారి విట్కాఫ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా మెక్రాన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్ భద్రతకు ఐరోపా హామీగా ఉంటుందని పేర్కొన్నారు.అయితే స్పష్టమైన వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఐరోపా



దేశాలు ఉక్రెయిన్‌లో తమ సైనిక బలగాలను మోహరించడానికి సిద్ధంగా ఉన్నాయని, అదనంగా సుదీర్ఘ శ్రేణి క్షిపణులను సరఫరా చేయడానికి కూడా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఫ్రీగా ఎక్కడ చూడొచ్చంటే?




**గుంతకల్లు,సెప్టెంబర్05:** ఆసియా క్రికెట్ అభిమానుల కోసం ఆసియాకప్ 2025 టోర్నీ త్వరలోనే ప్రారంభంకానుండగా, మైదానాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేశారు.ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఇంతకుముందు,టీమిండియా సుదీర్ఘంగా నెల రోజుల విరామం తీసుకున్న తర్వాత మళ్లీ మైదానంలో అడుగుపెట్టబోతుంది. ఇంగ్లండ్ పర్యటన అనంతరం భారత ఆటగాళ్లు క్రీడా యాక్టివిటీలలో పాల్గొనలేదు. అదేవిధంగా బంగ్లాదేశ్ పర్యటన రద్దు కావడంతో ఆటగాళ్లకు విరామం ఎక్కువకాలం వచ్చింది.భారత్ జట్టు ఈ ఆసియాకప్‌లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంగా 15 సభ్యులతో యూఏఈకి చేరింది. బుధవారం,జట్టు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొని క్రీడా పరిస్థితులను పరిశీలించింది. ప్రాక్టీస్ సౌకర్యాలు, ఫిట్‌నెస్, బ్యాటింగ్, బౌలింగ్ సారాంశాలను పరిశీలించి కోచ్‌లు, మేనేజ్‌మెంట్ టీమ్ అన్ని వ్యూహాలను సిద్ధం చేసుకున్నారు. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్నది, అందువల్ల ఆటగాళ్లను పర్యవేక్షించడం, జట్టు శ్రేణులను సరిపరచడం చాలా ముఖ్యమని ప్రత్యేకంగా భావిస్తున్నారు.ఫైనల్ కీ ప్రోగ్రామ్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు ఈ ఏడాది ఆసియాకప్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి.భారత్ ఈ టోర్నీలో ఆతిథ్య యూఏఈ జట్టుతో సెప్టెంబర్ 10న తొలి మ్యాచ్ ఆడనుంది. ఆ తరువాత, సెప్టెంబర్ 14న దాయాదీ పాకిస్థాన్ జట్టుతో సమరాన్ని ఎదుర్కోవాల్సి ఉంది. టోర్నీ మొత్తం రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరిగి, తరువాత సెమీఫైనల్స్,ఫైనల్ కీ ప్రోగ్రామ్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభం కానుండగా సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. దాయాదీ పాకిస్థాన్‌తో సెప్టెంబర్ 14న తలపడనుంది.చివరిసారిగా ఆసియా కప్ 2023 వన్డే ఫార్మాట్‌లో జరగ్గా భారత్ ఛాంపియన్‌గా నిలిచింది.టీ20 ఫార్మాట్‌లో ఎవర్నీ తక్కువ2016లో తొలి టీ20 ఫార్మాట్‌లో నిర్వహించగా అప్పుడు కూడా భారత్ విజేతగా నిలిచింది. కానీ 2022లో మరోసారి టీ20 ఫార్మాట్‌లో నిర్వహించగా భారత్ కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఆ టోర్నీలో శ్రీలంక విజేతగా నిలుస్తోంది. తాజా ఎడిషన్‌లో భారత్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నా.. టీ20 ఫార్మాట్‌లో ఎవర్నీ తక్కువ అంచనా వేయలేం.ఓవరాల్‌గా 16 సార్లు జరిగిన ఆసియా కప్‌లో భారత్ 8 టైటిళ్లు గెలిచింది.భారత్‌తో పాటు పాకిస్థాన్, యూఏఈ, ఒమన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, హాంగ్ కాంగ్, శ్రీలంకలు బరిలోకి దిగుతున్నాయి.ఒమన్ తొలిసారి ఆసియా కప్ ఆడనుండగా.. హాంగ్ కాంగ్(2018, 2022) రెండు సార్లు, యూఏఈ(2016) ఒక్కసారి ఆడింది.జియో యూజర్స్ ఆసియా కప్ 2025 టోర్నీ బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ సోనీ నెట్‌వర్క్ దక్కించుకుంది. సోనీ టీవీ ఛానెల్స్‌తో పాటు ఆ సంస్థకు చెందిన ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ సోనీ లైవ్‌లోనూ ఈ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అయితే నేరుగా ఈఛానెల్స్,ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్‌లో చూడాలను కుంటే రుసుము చెల్లించుకోవాలి.అయితే జియో యూజర్స్,ఎయిర్టెల్ యూజర్స్ జియో టీవీ,ఎయిర్టెల్ టీవీలసాయంతో ఈ మ్యాచ్‌లను ఉచితంగా చూడవచ్చు. భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ముందస్తు షెడ్యూల్ ప్రకారం రాత్రి 7.30 గంటలకు మొదలవ్వాల్సి ఉండగా యూఏఈలోని ఉక్కపోత కారణంగా అర గంట పొడిగించారు.

## పాకిస్తాన్ తో యుద్ధం ఆగిపోలేదు.. ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ,సెప్టెంబర్06:**పహల్గాం ఉగ్రదాడిలో 26మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్ పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ పేరుతో యుద్ధం చేసింది. ఈ యుద్ధంలో అన్నివిధాలుగా భారత్ దే పైచేయి అయ్యింది. అంతేకాదు మనదేశ యుద్ధ సామర్థం ప్రపంచదేశాలకు తెలియవచ్చింది. దీనిపై భారత ఆర్మీ ఛీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ పాకిస్తాన్ భారత్ లమధ్య యుద్ధం ముగియలేదని అన్నారు. పహల్గాం దాడి తరువాత భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ మే 10తో ముగియలేదని తర్వాత చాలాకాలం పాటూ కొనసాగిందని తెలిపారు. ఇప్పటికీ కూడా ఎల్వోసీ దగ్గర వార్ జరుగుతూనే ఉందని ద్వివేది పేర్కొన్నారు. దీనికి సంబంధించి చాలా నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయాలన్నీ బయట కూడా చెప్పలేమని అన్నారు.సరిహద్దులో పోరాటం సాగుతూనే ఉంది భారతదేశం పాకిస్తాన్ సరిహద్దులో కొనసాగుతున్న సవాళ్లను ప్రస్తావిస్తూ నియంత్రణ రేఖ వెంబడి ఆపరేషన్ సిందూర్ ప్రభావాన్ని అంచనా వేయడం తొందరపాటు చర్యే అవుతుందని ద్వివేది అన్నారు. పాక్ మద్దతు గల ఉగ్రవాదులు ఇంకా రెచ్చి పోతూనే ఉన్నారని సరిహద్దులో చొరబాట్లకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ముగిసి చాలాకాలం కాలేదు కాబట్టి, ఎల్లడిసి పరిస్థితిపై దాని ప్రభావం గురించి




వ్యాఖ్యానించడం అంత సబబు కాదని ద్వివేది పేర్కొన్నారు. ఎంతోమంది ఉగ్రవాదులను ఇప్పటికే భారత ఆర్మీ బట్టుబెట్టిందని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను, జీఎస్టీ మార్పులను జనరల్ ఉపేంద్ర ద్వివేది స్వాగతించారు. ఈ సంస్కరణలు రక్షణ కారిడార్లను బలోపేతం చేస్తాయని, ఈ రంగంలో చిన్న సంస్థల నుండి ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్స హిస్తాయని అన్నారు.

## జగన్ పై రఘురామకృష్ణరాజు సంచలన వ్యాఖ్యనలు



**విజయవాడ,సెప్టెంబర్06:**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రతిపక్ష హోదా అంశం మరోసారి చర్చకుదారి తీసింది.ప్రతిపక్ష హోదా కోసం వైఎస్‌జగన్ పట్టుబడుతున్నారంటూ,డిప్యూటీస్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్రంగా స్పందించారు. ఆయన విమర్శల ప్రకారం,అసెంబ్లీ నిబంధనల ప్రకారం 10 శాతం స్థానాలు గెలిచిన పార్టీకి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని స్పష్టం చేశారు.అంటే కనీసం 18సీట్లు గెలవాల్సి ఉంటుంది.కానీ వైసీపీకి అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా,ప్రతిపక్షహోదా కోసం పట్టుబడటం అనవసరమని వ్యాఖ్యానించారు.రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ,జగన్ ప్రవర్తన ఒక చిన్న పిల్లాడి లాగా కనిపిస్తోంది. అసెంబ్లీ నిబంధనల గురించి ఆయనకు బాగా తెలుసు. అయినప్పటికీ పట్టుబడుతూ ఉండటం రాష్ట్రప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే"అని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష హోదా ఇవ్వడం తమ పరిధిలో లేదని, అది పూర్తిగాని బంధనల ప్రకారమే నిర్ణయించబడుతుందని ఆయన తెలిపారు.అంతేకాకుండా అంతేకాకుండా,అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ శాసనసభ్యులు హాజరు కాకుండా బహిష్కరిస్తే,వారి నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు తప్పవని రఘురామ హెచ్చరించారు.వరుసగా 60రోజుల పాటుశాసనసభ్యులుసభలకు గైర్హాజరైతే,వారిసభ్యత్వం ఆటోమేటిక్‌గా రద్దవుతుందనే నిబంధనను గుర్తుచేశారు.సభకు రాకపోవడం అంటే,తమనియోజకవర్గ ప్రజలపట్ల నిర్లక్ష్యంచూపడమేనని ఆయన విమర్శించారు.తాను డిప్యూటీ స్పీకర్‌గా,వైసీపీ సభ్యులు సభా కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని కోరుకుంటున్నానని రఘురామ చెప్పారు.అయితే,వారుసభకురాకుండా,బహిష్కరించాలనుకుంటే,ఉపఎన్నికలకు సిద్ధమవుతున్నట్టే.అది వారినిర్ణయం.మేందానిపై చేయగలిగిందిఏమీలేదు. ఈ పరిస్థితుల్లో పులివెందుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక తప్పనిసరి అవుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో చర్చ చెలరేగింది.జగన్ పట్టుబాటుపై ఆయన చేసిన విమర్శలు రాజకీయవర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ప్రతిపక్షహోదా లేకుండా కూడా సభలో తమవాదనలను ఉంచుకోవచ్చని,ప్రజల సమస్యలను ప్రస్తావించవచ్చని సూచించారు.అయితే వైసీపీ మాత్రం,ప్రతిపక్ష హోదా లేకపోతే తమ స్వరాన్ని అణచివేస్తున్నట్టే అవుతుందని వాదిస్తోంది.మొత్తం మీద ప్రతిపక్ష హోదా అంశం చుట్టూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త వాదోపవాదాలు చెలరేగుతున్నాయి.జగన్ పట్టుబాటు,రఘురామ విమర్శలు, నిబంధనల చర్చ-ఇవన్నీ రాష్ట్రరాజకీయాల్లో వేడివాతా వరణాన్ని సృష్టించాయి.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షంకీలకమని అందరూ అంగీకరిస్తున్నప్పటికీ, దానికి కావాల్సిన సంఖ్యాబలం లేని సందర్భంలో హోదా లభించడం అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు.ఈ వివాదం రానున్న రోజుల్లో మరింత చర్చనీయాంశంగా మారే అవకాశముంది.



## రెండేళ్ల పాపను లాక్కెళ్లి చంపేసిన కోతులు

ఇంట్లో చంటి పిల్లలు ఉంటే ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం.వారి నిద్రిస్తున్న సమయంలో కాస్త రిలాక్స్ అవుతుంటారు కుటుంబ సభ్యులు. ఆ కాస్త రిలాక్స్ సమయమే ఆ పాపకు ఆయుష్షు లేకుండా చేసింది. పాప నిద్రపోతుందని ఆ కుటుంబ సభ్యులు కాస్త పనిలో మునిగిపోయారు. ఇంకేమీ ఉంది ఇంట్లోకి ప్రవేశించిన కోతులు పాపను లాక్కెళ్లి చంపేశాయి.డ్రమ్ములో పడేసిని కోతులు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఈ దారుణ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఉత్తరప్రదేశ్ లోని సీతాపూర్ అనే గ్రామంలో ఓ ఇంట్లో కోతులు ప్రవేశించాయి.అదే సమయంలో రెండేళ్ల పాప నిద్రపోతోంది. దీంతో కోతులు ఆ పాపను గాయపరుస్తూ, లాక్కెళ్లాయి.అంతటితో ఆగక ఇంటిపైన ఉన్న నీళ్ల డ్రబులో పడేశాయి. ఇంటిపై నుంచి పాప ఏడుపు శబ్దం వినిపించడంతో బయట ఉన్న కుటుంబ సభ్యులు హుటాహుటీగా పైకి చేరుకున్నారు. అక్కడ వెతకగా నీళ్ల డ్రమ్ములో పాప కనిపించింది.ఆ చిన్నారిని వెంటనే బయటకు తీసి, ఆసుపత్రికి తరలించారు. కానీ ఫలితం లేకుండా పోయింది.అప్పటికే ఆ పాప మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై సీతాపూర్ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా తగిన చర్యలు తీసుకోలేదని వాపోయారు.అధికారుల నిర్లక్ష్యంతో తమకు ఈ నష్టం అధికారుల నిర్లక్ష్యంతో తమకు తీరని అన్యాయం జరిగిందని, కడుపుకోతకు గురిచేశారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాదు గ్రామంలో కోతులు తరచూచిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయంటూ వాపోతున్నారు.ఈ ఘలనకు కారణమైన ఆటవీశాఖ అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు.మూగజీవాలను ప్రేమించాల్సిందే. అయితే మూగజీవాలకంటే మనుషుల ప్రాణాలు ముఖ్యం.కుక్కల దాడిలో ప్రాణాలను కోల్పోయిన సంఘటన కేసులో ఇటీవల సుప్రీంకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. అలాగే కోతుల అదుపుపై కూడా ఏదైనా నిబంధనలు తెస్తే బాగుంటుంది అనేది కొందరి భావన. ఎందుకంటే రోడ్లపై వెళ్తున్న వారిపై కోతుల గుంపుల దాడులు కూడా పెరుగుతున్నాయి.మన చేతిలో ఎలాంటి ఆయుధం లేకపోతే కోతుల నుంచి, కుక్కల నుంచి తప్పించుకోవడం కష్టంగా అవుతున్నది.వీటి దాడులో ఎందరో గాయపడుతున్నారు.



## రేపు సంపూర్ణ చంద్రగ్రహణం

### ఏంచేయకూడదో తెలుసా?

**న్యూఢిల్లీ,సెప్టెంబర్06:**భారతదేశంలో సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి నుండి 8వ తేదీ తెల్లవారుజాము వరకు అతి దీర్ఘమైన సంపూర్ణ చంద్రగ్రహణం చోటుచేసుకోనుంది. ఖగోళ శాస్త్రవేత్తల ప్రకారం, 2022తర్వాత ఇది భారత్‌లో కనిపించే ఎక్కువ సేపుకొనసాగే చంద్రగ్రహణం అవుతుంది.ప్రారంభం:రాత్రి 9:55 గంటలకు మధ్యస్థం: రాత్రి 11:42 గంటలకు,ముగింపు: తెల్లవారుజామున 1:26 గంటలకు మొత్తం వ్యవధి: సుమారు 3 గంటల 30 నిమిషాలు,2018 జూలై 27 తర్వాత మన దేశంలో సంపూర్ణ చంద్రగ్రహణం మొత్తం కనిపించడం ఇదే మొదటిసారి.తదుపరి దీర్ఘ చంద్రగ్రహణం 2028 డిసెంబర్ 31న మాత్రమే కనిపిస్తుంది.గ్రహణ సమయంలో చేయవలసినవి-చేయకూడనివి జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చంద్రగ్రహణం ప్రభావం మనుషులపై పడుతుందని చెబుతున్నారు. అందువల్ల పండితులు కొన్ని నియమాలను సూచించారు. చేయవలసినవి:గ్రహణం మొదలుకాకముందే (సాయంత్రం7:55లోపే) భోజనం ముగించాలి. గ్రహణ ప్రారంభం కాగానే పట్టు స్నానం చేయాలి.ఓం చంద్రశేఖరాయ నమః ఓం దుర్గాయై నమః"వంటి మంత్రాలు జపించాలి. విడుపు స్నానం చేసి మరుసటి రోజు ఆలయ దర్శనం చేయాలి.దానం చేయడం శుభకరం (వెండి,రాగి,మినుములు,బియ్యం,తెల్లనివస్త్రాలు) చేయకూడనివి:గ్రహణ సమయంలో భోజనం చేయకూడదు.కుంభ,మీనరాశి వారు చంద్రగ్రహణాన్ని వీక్షించకూడదు.గర్భిణీలు బయటికి రావద్దు, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోవాలి.

## భారత్ రైల్వే శాఖ కఠిన నియమాలు.ఇక రీల్స్ కి చెక్

భారతదేశం ప్రపంచంలోనే అతి విస్తృతమైన రైల్వే నెట్‌వర్క్ కలిగినదేశం.ప్రతిరోజూ లక్షలాది మందితక్కువఛార్జీలతో,సౌకర్యవంతమైనప్రయాణం కోసంరైల్వేలను ఎంచుకుంటున్నారు.ప్రయాణికుల భద్రత,సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వేలు కొత్త పథకాలను అమలు చేస్తోంది.ఇందులో భాగంగా రైళ్లలో కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోంది. కొన్ని ముఖ్య ప్రదేశాల్లో ఆధునిక ఆధారిత కెమెరాలను కూడా అమర్చుతున్నారు.1800 కోచ్‌లలో ఏర్పాటు ప్రస్తుతం రైల్వేలు 1800 కోచ్‌లలో సీసీటీవీ కెమెరాలు అమర్చే ప్రక్రియలో ఉన్నాయి.నిర్మిస్తున్న 895 కోచ్‌లు,లో తయారవుతున్న 887 కోచ్‌లలో ఈ సదుపాయం కల్పించనున్నారు. మొదటి దశలో ప్రజ్ఞరాజ్, డాక్టర్ అంబేద్కర్ నగర్ ఎక్స్‌ప్రెస్,కాళింది ఎక్స్‌ప్రెస్, డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్,మీరటసిటీ సంగం ఎక్స్‌ప్రెస్,శ్రీమాత వైష్ణో దేవి కాట్రా జమ్మూ మెయిల్ రైళ్లలో సీసీటీవీ కెమెరాలను అమర్చడం ప్రారంభించారు.ఈ చర్యల ద్వారా రైళ్లలో భద్రత మరింత మెరుగుపడనుందని అధికారులు తెలిపారు.

